
# ఓ దెయ్యం పగ

డా. సి.వి. కొండయ్య



అది డిసెంబరు. ఆ రాత్రిలో బాగా తడిసి పోయినట్టుంది. అర్ధరాత్రి వేళ, ఆ కాలనీలో దాదాపు అందరూ గాఢంగా నిదురబోతున్నారు. ఎటు చూసినా నిశ్శబ్దం రాజ్యమేలుతోంది. కీచు రాళ్ళు భయంకర శబ్దంతో నిశ్శబ్దాన్ని తూట్లు పొడుస్తున్నాయి. అప్పుడప్పుడు గూర్ఖాల లాఠీ చప్పుళ్ళు, బూటు కాళ్ళ టకటకలు వినబడుతున్నాయి.

శంకరయ్య అతని పేరు. గాఢ నిద్రలో వున్నవాడు ఉలిక్కిపడి లేచాడు. "ఎవరు...? ఎవరు నీవు..." అంటూ అటూ - ఇటూ బిత్తరపోయి చూస్తు న్నాడు. ఎవరో తనను పట్టుకుని ఊపు తున్నట్టుగా అగుపించింది. ఎవరో తన ప్రక్కనే నిల్చున్నట్టనిపిస్తుంది కానీ కంటికి స్పష్టంగా అగుపించటం లేదు.

"ఏమైందండీ?" భార్య కూడా లేచి అడిగింది.

"ఏమీ లేదులే, పడుకో!" అన్నాడు శంకరయ్య.

"ఇంత చలిలో కూడా మీ ముఖం మీద ఆ ముచ్చెమటలు ఏమిటీ? ఏదైనా పీడకలా?"

"అదేమీ కాదు కానీ నీవు పడుకో!" విసుక్కుంటూ అన్నాడు భర్త.

"కాదు ఏదో వుంది! మీరేదో నాతో దాస్తున్నారు? చెప్పండీ! ఎందుకలా కంగారుగా వున్నారూ?" అసహనంగా ముఖం పెడుతూ భర్తను భయంగా చూసి అంది విలాసిని.

బాగా ఎరుపెక్కిన కళ్ళతో భార్యను కోపంగా చూసి, మళ్ళీ పడుకున్నాడు శంకరయ్య. పడుకున్నాడే కానీ శంకరయ్యకు నిద్రపట్టటం లేదు. ఇది ఈ ఒక్కరోజు విషయం కాదు. వారం రోజుల తంతు. అకస్మాత్తుగా భర్త నడవడికలో ఎందుకింత మార్పు వచ్చిందని విలాసిని ఆలోచిస్తూ నిదురపోయింది.

ఎనిమిది రోజుల నుండి విచిత్ర అనుభూతులు శంకరయ్య బుర్రకు వేడెక్కిస్తున్నాయి. ఎవరికైనా చెప్పినా ఎగతాళిగా వుంటుంది. ఎవరూ నమ్మరు. ఒకరోజైతే గుండె ఆగిపోయినంత పనైంది. అది, అంటే ఆ దెయ్యంలాంటి మనిషి తెల్లని వస్త్రాలు ధరించి వుంది.

అది నైటీలాంటి వస్త్రం. కాళ్ళు కనబడటం లేదు. అది తాకినట్టు అనిపించినపుడు దేహమంతా ఝల్లుమంది. ప్రక్కనే నిల్చున్నట్టనిపించింది. దాని గొంతు ఏదో లోయలోంచి వినబడుతున్నట్టుంది. ఏదో మమ్మీ అప్పుడే శవపేటికలోంచి లేచి వచ్చినట్ట నిపిస్తోంది. లోయలో నుండి వచ్చిన గొంతుతో నన్ను రెప్పార్పకుండా చూస్తూ ఇలా పిలు స్తోంది.

“నిన్ను నాతో తప్పకుండా తీసుకెళ్తాను. నన్ను చీకటి లోయలో తోసేసి, నీవు వెలుగుల ప్రపంచంలో సుఖంగా గడపాలనుకుంటున్నావా? ప్రతీకార జ్వాలలతో కాలిపోతున్నాను. నీవు నా వెంటరాక తప్పదు. రా!... రారా...!” అంటోంది.

బుర్ర పనిచేయటం మానేసింది. మూర్ఛపోతున్నట్టుగా అగుపిస్తోంది. ఒకరోజు పడుకున్న శంకరయ్యకు మంచం మీద నుండి క్రింద పడేసినట్టయింది. కెవ్వున కేకేశాడు. అప్పుడు విలాసిని పరుగెత్తుకుంటూ వచ్చి లైటు వెలిగించింది. మోకాళ్ళ మధ్య తల పెట్టుకొని శంకరయ్య ఏడుస్తూ -

“నన్ను క్షమించు పుష్పా! నన్ను క్షమించు. ఆ చిన్న తప్పుకు నన్నింత ఘోరంగా శిక్షించకు.” అంటూ శంకరయ్య ఏడ్వసాగాడు- భార్య ఆశ్చర్యపోయింది. భర్తకు ఏదో గాలి సోకిందని నిశ్చయించుకుంది. భుజాలు పట్టుకుని ఊపుతూ విలాసిని భర్తను - “మీకేమయింది. ఎందుకిలా అంటున్నారు? ఎవరిని క్షమించమని అడుగుతున్నా”రంటూ బ్రతిమాలి అడిగినా శంకరయ్య ఏమీ సమాధానం చెప్పలేదు. తిండి తినే ధ్యాస కూడా పోయింది. తన ప్రాణాలను ఎవరో హరించి వేస్తున్నట్టుగా భర్త ఉలిక్కిపడుతూ ఫీలవుతున్నాడు. సైకియాట్రిక్ దగ్గరికి తీసుకెళ్ళినా ఆ కలవరింత, భయం తగ్గలేదు.

దాదాపు 8 సం॥ల క్రితం ఒకే కాలనీలో ఉంటున్న కారణంగా మొదటిసారి శంకరయ్యను చూసినప్పుడు, తను అతని వైపు ఆకర్షితురాలైంది. తన అన్నయ్య, శంకరయ్య ఇద్దరూ రాజమండ్రిలో ఒకే ఆఫీసులో పనిచేసేవారు. ప్రగతినగర్ కాలనీలో ఉండేవారు.

అప్పుడప్పుడు తన అన్నయ్య శంకరయ్యను ఇంటికి తీసుకువచ్చేవాడు. తనే టీ, కాఫీలు చేసి తీసుకువచ్చి ఇచ్చేది. టీ తీసుకునేప్పుడు తన వ్రేళ్ళను తాకకుండా శంకరయ్య టీ కప్పు తీసుకునేవాడు కాదు. అతని స్పర్శలోనే అంత పవర్ ఉంటే, మరి... అనుకుంటూ ఏవేవో ఆలోచించుకుని మురిసిపోయేది విలాసిని. పరిచయం ప్రేమగా మారి పెళ్ళిమండపానికి దారి తీసింది. సంతోషంగా 3,4 సం॥లు గడిచిపోయాయి. శంకరయ్య గోముఖ వ్యాఘ్రమని విలాసిని నిదానంగా గ్రహించింది. పెళ్ళయిన క్రొత్తలో అందరూ సీతారాములుగానే ఉంటారు. ఆ తర్వాత బయటపడతాయి అసలు రంగులు అని అనుకుంది విలాసిని. అసలేం జరిగిందంటే...

కొంతకాలం క్రితం శంకరయ్యను అరెస్ట్ చేసి తీసుకెళ్లారు. ఇరుగుపొరుగంతా వార్త విని ఆశ్చర్యపడ్డారు. ఎక్కడో బాంబు పెట్టారన్న ఆరోపణలో నిందితులైనవారిలో శంకరయ్య పేరు కూడా ఉందని తెలిసి విలాసిని గుండె గుభేలుమంది. బెయిలుపై మళ్ళీ తిరిగి గృహోన్ముఖుడయ్యాడు. గుండెలు తీసే

**చి**లుక అంటే తెలియని వారుండరు కదా. పంజరంలో చిలుక పలుకులు విని సరదా పడనివారెవరు (ఇప్పుడు ఇలా పంజ రంలో బంధించడం నిషేధం!) దాని రంగు ఏమిటి, అరుపులు ఏమిటి అందరికీ పరి చయమే. చిలుక కొట్టుడు పళ్లు అని ఇష్టంగా తినని వారెవరు. కాని ఒక్క విషయం ఒక జాతి చిలుక మాత్రం మనకి అసహ్యం, జుగుప్స, భయం, కోపం కలిగిస్తుంది.


న్యూజిలాండ్‌లో కియా అనే ‘విలన్’ చిలుక ఉంది. శాస్త్రీయంగా దానిని నెస్టర్ అంటారు. దీని ముక్కు వంగి కొడవలిలా వాడిగా ఉంటుంది. నాలుక చివర బ్రష్ లాగా ఉంటుంది. సాధారణంగా ఇవి పళ్లే తింటాయి. పర్వతారోహకుల తలల మీద “కీయా” అని అరుస్తూ తిరుగుతాయి. మైదానాల్లో అయితే చిన్న చిన్న గుంపులు హాస్యగాళ్లలా సంచరిస్తూ వినోదాన్నిస్తాయి.

ఇవన్నీ బాగానే ఉన్నాయి. తెల్లవారు న్యూజిలాండ్‌లో అడుగు పెట్టాక గొర్రెల పెంపకం పెరిగింది. అక్కడ నుంచి వీటి కథ మారింది కొంత వరకూ. 1870 ప్రాంతాల నుంచి పారవేసిన గొర్రె మాంసం తినడం మొదలు పెట్టాయి. తరవాత గొర్రె శవాలు మీద పడ్డాయి. ఆ తరవాత రోగగ్రస్తమైన గొర్రెలను హింసించ డం పీడించడం ప్రారంభించాయి. చివరికి ఏకంగా సజీవ, ఆరోగ్యవంతమైన గొర్రెల మీదనే పడి మాంసం తినడం మొదలు పెట్టాయి. ముఖ్యంగా వాటి మూత్ర పిండాల ప్రాంతంలో దొలిచి మాంసం, కొవ్వు తినడం పరిపాటి అయింది.

అయినా మరీ అంత ఘోరమైనది కాదని కొందరు అంటున్నా వేలాది కియాలు తుపాకి గుళ్లకి బలైపోయాయి. కొందరు ఇంకా వాటిని చూసి ఆనందించడమే లక్ష్యంగా పెట్టుకొన్నారు. ఏమయినా వాటి సంఖ్య తరగలేదు.

ఇవి సుమారు 6 సంవత్సరాల కాలం బతుకుతాయని అంచనా. విడతకి 2-4 గుడ్లు పెట్టినా, రెండేళ్లకి ఒకసారి పెడతాయి. 25 రోజులు పొదుగుతాయి. గూళ్లలో 3 నెలల వరకు ఉంటాయి.

**- జమ్మి కోనేటిరావు**



బంటులాంటి శంకరయ్య వారం రోజులనుండి కాలు కాలిన పిల్లిలా, భీతిల్లిన హరిణిలా ఎలా అయ్యాడని అంతుబట్టలేదు. అకస్మాత్తుగా విలాసిని అన్నయ్య తన ఇంటికి వచ్చాడు. బావను చూసి ఎప్పుడూ నవ్వుతూ పలుకరించే శంకరయ్య ఈ మారు ముఖం చాటేసుకున్నాడు.

"ఏంటీ! బావగారు అలా ఉన్నారు. ఆరోగ్యం బాగోలేదా?" చెల్లెల్ని గిల్లుతూ అడిగాడు ప్రద్యుమ్న.

"ఏమీ తెలియటం లేదన్నయ్యా! ఇలా వారం రోజుల్నుండి చేస్తున్నారు. మీరైనా నెమ్మదిగా అడిగి చూడండి" అంది విలాసిని. టీ తీసుకురావటానికి వంటగదిలోకి వెళ్ళిపోయింది. తర్వాత కిటికీ దగ్గరికెళ్ళి బయటికి నిరుద్దేశ్యంగా చూస్తూ శంకరయ్య ఏడ్పు లంకించుకున్నాడు. గుచ్చి గుచ్చి అడగ్గా శంకరయ్య నోటి నుండి "పుష్ప!" అన్న మాట బయటకు వచ్చింది.

"ఎవరా పుష్ప? ఏం జరిగింది. నాకు వివరాలన్నీ చెప్పు బావా!" అంటూ ప్రద్యుమ్న శంకరయ్య గెడ్డం పట్టుకున్నాడు. శంకరయ్య గతంలో తను 'పుష్ప' అనే యువతికి చేసిన ద్రోహం గురించి చెప్పి "నన్ను చంపి తనతో తీసుకెళ్తానంటోంది" అన్నాడు. "తాంత్రిక ప్రయోగంతో దాని పనిపడదాము. మీరేం భయపడకండి, బావగారూ!" అంటూ ప్రద్యుమ్న ధైర్యం చెప్పాడు.

తాంత్రిక ప్రయోగం వల్ల కొంత మేలు జరిగిన మాట వాస్తవమే. నిద్రలో శంకరయ్య అరవటం తగ్గిపోయింది. వేసవిలో బయట పడుకున్న శంకరయ్య రాత్రి 3 గంటలకు ఎందుకో మెలుకువ వచ్చి చూస్తే, తన ముందు చనిపోయిన పుష్ప నిల్చుని ఉంది. నిర్వికారంగా వుంది ముఖం. ఎర్రని వస్త్రాలు ధరించి భయంకరంగా ఉంది. ఆవిడ మాట్లాడ సాగింది – "నా ఎదురుచూపు పూర్తయింది. ఈ రోజు నీవు నన్నేమీ చేయలేవు. నీవు నాతో రావాలి. ఈ అమావాస్య కోసమే నేనెదురు చూసింది" అంది ప్రేతాత్మ.


మంత్రముగ్ధుడిలా శంకరయ్య లేచి నిల్చున్నాడు. పుష్ప అతడిని తన వెంట రమ్మని సైగచేసింది. శంకరయ్య అలానే చేశాడు. పుష్ప, శంకరయ్యను నిర్జన స్థానంలోకి తీసుకెళ్ళింది. తనను తీసుకువచ్చి నేషనల్ హైవే మీద నిలబెట్టినట్టు శంకరయ్యకు తెలియదు. ఒక ట్రక్కు అతన్ని ఢీకొట్టబోయి ఆపి – ట్రక్కు యజమాని గట్టిగా బూతులు తిట్టగా శంకరయ్యకు, మెలకువ వచ్చి చూస్తే రోడ్డుమీద ఉన్నాడు.

కొంతకాలం క్రితం హైదరాబాదు వచ్చాక తను బేగంపేట ఏరియాలో వున్నట్టు శంకరయ్యకు గుర్తుకు వచ్చింది. పుష్ప తనను నిద్రావస్థలో తీసుకువచ్చినట్టు శంకరయ్యకు అర్థమైంది. 7,8 కిలోమీటర్లు నడిచి ఇల్లు చేరుకున్నాడు. తెల్లారుతూ వుంది. అప్పటికే మేల్కొన్న విలాసిని భర్తను చూసి ఊపిరి పీల్చుకుంది. శంకరయ్య భార్యకు జరిగినదంతా చెప్పాడు.

ఇది జరిగిన నాలుగు నెలల తర్వాత శంకరయ్య నిద్రమాత్రలు మ్రింగి ఆత్మహత్య చేసుకోబోయాడు. ముందుగానే గమనించటం వల్ల, తగిన సమయంలో ఆస్పత్రిలో చేర్చటం వల్ల బ్రతికిపోయాడు. మరొకసారి ఎవరూ లేకుండా చూసి కిరసనాయిలు ఒంటిమీద పోసుకుని నిప్పంటించుకోటానికి ప్రయత్నించాడు. అది కూడా కనిపెట్టి గండం గట్టెక్కించారు. ఒక మూలలో అపరాధిలా కూర్చున్న శంకరయ్య తల లోపలికి తన వ్రేళ్ళను పోనిచ్చి నిమురుతూ, జీరగొంతుతో విలాసిని యిలా అంది – "ఎందుకలా చేస్తున్నారు? మమ్మల్ని అందరినీ వదిలిపెట్టి వెళ్ళిపోవాలనుకుంటున్నారా?"

శంకరయ్య ఇది విని వెక్కి వెక్కి ఏడ్చాడు. ఎవరు, ఏమిటని విలాసిని భర్తను గుచ్చి, గుచ్చి అడిగింది. కానీ నేనేమీ చెప్పలేనన్నాడు. "చావే నా శరణ్యంగా మారింది విలాసినీ! అంతకంటే ఏమీ చెప్పలేను" అన్నాడు. తర్వాత శంకరయ్య ఎవరికీ చెప్పకుండా రైల్వే స్టేషన్‌కెళ్ళి బ్రిడ్జిమీద నిల్చుని రైలువచ్చే సమయానికి దాని ముందు దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే పోలీసులు పంచనామా చేసి ఆ కేసును ముగించారు. శంకరయ్య ఆత్మహత్య చేసుకునేంత వరకూ పుష్పలత ప్రేతాత్మ అతన్ని వదలలేదు. శంకరయ్య అకస్మాత్తుగా చనిపోవటం వల్ల పుష్పవల్లిని శంకరయ్య ఎందుకు చంపివేశాడన్న ప్రశ్నకు సమాధానం ఎవరికీ దొరకలేదు. ❋

**(ఇది జరిగిన కథే! పేర్లు, ఊర్లు మార్చబడ్డాయి)**



## అడవిని మర్చిపోని మృగం

**అడవిని మర్చిపోని మృగం**
**ఒకపట్టాన లొంగదు**
**దాని చర్మంలో వుంటుంది**
**వనాంతరంగంలో చలి**
**వనపుష్పాల గాఢ సుగంధం**
**వుంటుంది దాని రోమాలలో**
**దాని కనురెప్పలలో వుంటుంది**
**బండరాళ్ళ మీద దూకే అడవి**
**సూర్యుడు**
**దాని నోట్లో**
**కొండవాగులు గర్జిస్తాయి**
**దాని నాలికలో కొండ తేనె**
**వూరుతుంది**
**దాని చెవుల్లో**
**కొండ మేఘాల గర్జనలు**
**దాని రక్తంలో**
**లొంగదీయని ఏనుగుల ఘీంకారాలు**
**దాని హృదయంలో**
**పుష్పించిన వనజ్యోత్స్నలు**
**దాని ఆలోచనలు**
**అడవి మార్గాలలోనే పరుగు**
**అడవిని మరవని మృగం**
**ఒకపట్టాన లొంగదు**
**నా జ్ఞాపకాల్లో**
**అడవులున్నాయి**

*– మలయాళ మూలం : కె. సచ్చిదానందన్*
*తెలుగుసేత : ఎల్. ఆర్. స్వామి*